# DR.BRR GOVERNMENT DEGREE COLLEGE, JADCHARLA

## MAHABUBNAGAR DIST,

### TELANGANA

## Student Study Project
## On
## Legends in Telangana

| SL.No | Name of the student | Class | H.T.No |
|---|---|---|---|
| 1 | S UDAY KIRAN | BA HPP T/M III Year | 19033006156535 |
| 2 | THALLOJU SHIREESHA | BA HPP T/M III Year | 19033006156536 |
| 3 | THUDUM KEERTHI | BA HPP T/M III Year | 19033006156537 |
| 4 | TUPPARI RAMESH | BA HPP T/M III Year | 19033006156538 |
| 5 | U SHIVANI | BA HPP T/M III Year | 19033006156539 |

Supervisor

C Beeraiah
Asst. Prof of History

# DR.BRR GOVERNMENT DEGREE COLLEGE JADCHARLA,

**MAHABUBNAGAR DIST,**

**TELANGANA**

## CERTIFICATE

This is to certify that the present work titled An Analysis on **Legends in Telangana** is the bonafide work Of **S Uday Kiran Thalloju Shireesha Thudum Keerthi Tuppari Ramesh U Shivani** under supervision C. Beeraiah, Asst. Prof. Department Of History BRR Government Degree College, Jadcherla.No part of this work has been submitted to any other University for the award of any Degree.

Date: 16/05/2022

**C. BEERAIAH**

**DEPARTMENT OF HISTORY**

**Principal**
**Dr. BRR Govt. Degree College**
**Jadcherla**

PRINCIPAL
Dr BRR Govt. College
Jadcherla-509 301

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the project titled A study of were originally carried out by **Legends in Telangana** is the bonafide work Of S Uday Kiran, Thalloju Shireesha, Thudum Keerthi, Tuppari Ramesh, U Shivani under Department Of History us under the supervision of **C.Beeraiah Asst. Prof. of History** Dr. BRR Government College Jadcharla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| SL.No | Name of the student | Class | H.T.No | |
|---|---|---|---|---|
| 1 | S UDAY KIRAN | BA HPP T/M III Year | 19033006156535 | S. Uday kiran |
| 2 | THALLOJU SHIREESHA | BA HPP T/M III Year | 19033006156536 | Thalloju shireesha |
| 3 | THUDUM KEERTHI | BA HPP T/M III Year | 19033006156537 | Thudum keerthi |
| 4 | TUPPARI RAMESH | BA HPP T/M III Year | 19033006156538 | Tuppari ramesh |
| 5 | U SHIVANI | BA HPP T/M III Year | 19033006156539 | U. shivani |

**C.Beeraiah**
**Asst. Prof. of History**

**Principal**
**Dr. BRR Govt. Degree College**
**Jadcherla**

Principal
Dr. BRR Government Degree College
Jadcherla, Dist. Mahabubnagar

# తెలం గాణ వైతాళికులు

నిద్రాణమై ఉన్న తెలం గాణ ప్రజలను జాగృ తం చేయడానికి; తెలుగు భాషాభివృ ద్ధి, సాం స్కృ తిక వికాసానికి మాడపాటిహనుమం తరావు విశేషం గా కృ షి చేశారు. తెలం గాణలో ‘ఆం ధ్రమహాసభ’ సం స్థాపక కార్య దర్శి గా సేవలు అం దిం చారు. ఏటా గ్రం థాలయ మహాసభలు నిర్వ హిం చి ప్రజలు స్వీ య సం స్కృ తి, స్వీ య భాష పట్ల అభిమానం పెం చుకునేలా చేశారు. తెలం గాణ విముక్తి పోరాటానికి సూత్రధారిగా, ఆం ధ్ర పితామహుడిగా చరితార్థులయ్యా రు. హైదరాబాద్ రాష్ట్రం స్వ తం త్ర భారతదేశం లో విలీనమయ్యేం త వరకూ నిజాం రాజ్యం లో పౌరహక్కులు అనేక విధాలుగా ఉల్లం ఘనకు గురయ్యా యి. జనాభాలో 15 శాతం మాత్రమే ఉన్న ఒక వర్గం 85 శాతం ప్రజలపై ప్రాబల్యం చూపిం ది. సం స్థానం లో విద్య అం తా ‘ఉర్దూ’ మాధ్య మం లోనే సాగేది. తెలుగు, కన్న డ, మరాఠా మాతృ భాషగా ఉన్న వారం దరూ తప్ప నిసరిగా ఈ మాధ్య మం లోనే అభ్య సిం చేవారు. 1918లో స్థాపిం చిన ఉస్మా నియా విశ్వ విద్యా లయం లో ఉన్న త, వైద్య , సాం కేతిక విద్య కూడా ఉర్దూ మాధ్య మం లోనే ఉం డేది. నాటి తెలం గాణలోని ఎనిమిది తెలుగు జిల్లాల్లో కేవలం 18 మాధ్య మిక పాఠశాలలే ఉం డేవి. అనేకగ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు లేవు. మాధ్య మిక పాఠశాలల్లోనూ తెలుగును రెం డో భాషగా బోధిం చేవారు. దీం తో అధిక సం ఖ్యా క వర్గం లో నూటికి ముగ్గురు కూడా అక్షరాస్యు లుగా లేని దయనీయ స్థితి నెలకొం ది. మహ్మ దీయుల్లో అక్షరాస్య త ఎక్కు వగా ఉం డేది. చిన్న , పెద్ద ప్రభుత్వ ఉద్యో గాల్లో వారిదే ప్రాబల్యం . సభలు, సమావేశాలు నిర్వ హిం చకుం డా ‘గస్తీ 53’ అనే సర్క్యు లర్ ద్వా రా అడ్డుకునేవారు. సమావేశాల్లో ఇవ్వా లనుకున్న ఉపన్యా స పాఠాన్ని ముం దుగా ‘తాలుక్దార్ (జిల్లాకలెక్టర్) ఆమోదిం చాలి. ఇచ్చి న ‘ప్రతి’ ప్రకారం ఉపన్యా సం సాగాలి. మార్పు చేర్పు లకు తావుం డదు. నిజాం రాజుల నిరం కుశ పాలనలో తెలం గాణ ప్రాం తం పరిసర ప్రాం తాల కం టే చాలా వెనుకబడి ఉం డేది. యూరప్‌లో 18వ శతాబ్దం లోనే అం తమైన ‘ఫ్యూ డల్వ్య వస్థ’ హైదరాబాద్ సం స్థానం లో 20వ శతాబ్దం మధ్య వరకూ కొనసాగిం ది. ఈ దుస్థితిని మం దుముల నరసిం గరావు ‘ఏబది సం వత్స రాల హైదరాబాద్’ గ్రం థం లో వర్ణిం చారు. ‘బ్రిటిష్ ఇం డియా రాష్ట్రాల్లో 1885లో అమల్లోకి తెచ్చి న స్థానిక స్వ పరిపాలనా పద్ధతిని హైదరాబాద్ రాజ్యం లో ప్రవేశపెట్టాలని ఆం ధ్రమహాసభ వేదిక ద్వా రా 1935లో నిజాం ప్రభుత్వా న్ని వేడుకున్నా రం టే. . రాజకీయం గా ఇక్క డి ప్రజలు పరిసర రాష్ట్రాల్లో నివసిం చేవారి కం టే 50 ఏళ్లువెనుకబడి ఉన్న ట్లు గమనిం చవచ్చు ’ అని ఆయన పేర్కొ న్నా రు. ఇలాం టి రాజకీయ అం ధకారం నుం చి తెలం గాణ ప్రజలను జాగృ తి పరచడానికి, ఆం ధ్రమహాసభల ద్వా రా సాం ఘిక, సాం స్కృ తిక, భాషాపరమైన చైతన్యం కలిగిం చడానికి కొత్వా ల్ రాజా బహద్దూర్ వెం కట్రామారెడ్డి, మాడపాటిహనుమం తరావు, కొం డా వెం కట రం గారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృ ష్ణారావు లాం టి ప్రముఖులు కృ షి చేశారు. ఫలితం గా హైదరాబాద్
సం స్థానం నిజాం నిరం కుశ పాలన నుం చి విముక్తి పొం దిం ది.

**మాడపాటిహనుమంతరావు**మాడపాటిహనుమంతరావు1885 జనవరి22న కృష్ణాజిల్లానందిగామ తాలూకాపోకునూరుగ్రామంలోజన్మించారు. తండ్రివెంకటప్పయ్య, తల్లివెంకట సుబ్బమ్మ. హనుమంతరావుఅయిదేళ్లవయసులోఉన్నప్పుడేతండ్రిమరణించారు. దీంతోఆయన సూర్యాపేటలోతన మేనమామ జమలాపురంవెంకట్రావుపర్యవేక్షణలోవిద్యాభ్యాసంచేశారు. వెంకట్రావుతహశీల్దార్ఆఫీసులో'పేష్కారు'గాపనిచేసేవారు. ఉద్యోగరీత్యాఆయన సూర్యాపేట, జడ్చర్ల, నల్గొండకుబదిలీకావడంతో.. మాడపాటిఆయాప్రాంతాల్లోవిద్యాభ్యాసంచేశారు. హనుమంతరావు1898లోఉర్దూమిడిల్పరీక్షలో, 1900లోఇంగ్లిష్మిడిల్క్లాసులో, 1903లోవరంగల్హైస్కూల్నుంచిమెట్రిక్యులేషన్ లోఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లిష్, ఉర్దూతోపాటుపారశీకం, తెలుగు, సంస్కృత భాషల్లోనూపట్టుసాధించారు. 1904లోహన్మకొండలోజిల్లావిద్యాశాఖ కార్యాలయంలో'మీర్మున్షీ' ఉద్యోగంలోచేశారు. తర్వాత హైదరాబాద్ లో'లా' చదివి'సిరస్తెదారు'గావిధులునిర్వహించారు. 1917లోఉద్యోగానికిరాజీనామాచేసిన్యాయవాద వృత్తిచేపట్టారు. 1941లోతన 56వ ఏట న్యాయవాద వృత్తినివిడిచిపెట్టిపూర్తిగాప్రజాసేవకుఅంకితమయ్యారు.మాడపాటిసాహిత్యసేవహన్మంతరావుఉత్తమ శ్రేణిరచయిత, కవి, సాహితీవేత్త, పండితుడు, బహుభాషాకోవిదుడు.

హనుమంతరావుసహాయంతోబుక్కపట్నంరామానుజాచార్యులుఅనేన్యాయవాది'తెలంగాణాపత్రిక'నుప్రారంభించారు. సురవరంప్రతాపరెడ్డిసంపాదకత్వంలోవెలువడిన 'గోలకొండ', వద్దిరాజుసీతారామచంద్రరావుసంపాదకత్వంలోవచ్చిన 'తెలుగుపత్రిక', సబ్నవీసువెంకట రామనరసింహారావుసంపాదకత్వంలోవచ్చిన 'నీలగిరి' మొదలైన పత్రికల్లోహనుమంతరావుఅనేక వ్యాసాలురాశారు. 'ముషీరెదక్కన్' అనేఉర్దూపత్రికలోనూవ్యాసాలురాశారు.రచనలు: నిజాంరాష్ట్రఆంధ్రులు, వర్తక స్వాతంత్ర్యం, వెట్టిచాకిరీ, మద్యపానం, గ్రంథాలయాలు, మన వాక్స్వాతంత్ర్యం, రుణబాధ నివారణ, మన విద్యాసమస్యలు, వ్యవసాయకులకుకొన్నిసూచనలు, గస్తీనిషాన్53 వివరణ, జనపరిగణ వృత్తాంతం(1921-1931), నిజాంరాష్ట్రఆంధ్రుల అభివృద్ధిమార్గాలు, మొహతర్ఫా, న్యాయస్థానాలు, దేశభాషలు.మాడపాటిప్రసిద్ధఆంగ్లగ్రంథాలనుతెలుగులోకిఅనువదించారు. మొదట బంకించంద్రఛటర్జీబెంగాలీనవల 'ఆనందమఠం'నుఅనువాదంచేశారు, కానీప్రచురించలేదు. 1911లో'గారిబాల్డీ' జీవిత చరిత్రరచించారు. ఇదిఅచ్చవలేదు. 1927లో'రోమన్సామ్రాజ్యచరిత్రం', 'క్షేత్రకాలపుహింద్వార్యులు' ప్రచురించారు. చింతామణివైద్యరాసిన 'మహాభారత సమీక్ష' అనేగ్రంథంలోనివ్యాసాలనుఅనువదించారు. ఈ వ్యాసాలను'సుజాత', 'ఆంధ్రభారతీ', 'దేశబంధు' పత్రికల్లోప్రచురించారు. హృదయ శల్యం, రాణిసారంధా, ఎవరికి, ముసలిదానియుసురు, ఆత్మార్పణ, ఎవరితప్పు, న్యాయమా?, నిజమేనా?, ఇంకాకావలసినదేమిటి? మొదలైన కథలుసుజాత, కృష్ణాపత్రికల్లోప్రచురించారు. 1911లోఈయన రచించిన 'కథాసంపుటి' అనేఏడుకథలతో'మల్లికాగుచ్ఛము' పుస్తకాన్నిమచిలీపట్నానికిచెందిన 'సరస్వతీనికేతనం' ప్రచురించింది. హనుమంతరావు'నిజాంరాష్ట్రంలోరాజ్యాంగ సంస్కరణలు' రచించారు. ఇదిహైదరాబాద్ప్రజాపరిషత్ఏర్పాటుచేసిన ఒక కమిటీసమర్పించిన నివేదిక. నిజాంప్రభుత్వం'రాజ్యాంగ సంస్కరణలు' అంశంపైకమిటీనినియమించింది.

1952లో జరిగిన సాధారణ ఎన్ని కల్లో కాం గ్రెసు అభ్య ర్థిగా మెదక్ జిల్లా గజ్వే ల్ నియోజక వర్గం నుం చి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్ని కల్లో కమ్యూ నిస్టులు గెలిచారు. 1952లో జరిగిన సాధారణ ఎన్ని కల్లో కాం గ్రెస్‌కు మెజార్టీ లభిం చిం ది. బూర్గుల రామకృ ష్ణారావు నాయకత్వం లో తెలం గాణలో ప్రజాప్రభుత్వం ఏర్ప డిం ది.

1955లో కేం ద్ర ప్రభుత్వం హనుమం తరావును పద్మ భూషణ్ బిరుదుతో సత్కా రిం చిం ది. ఈ బిరుదు అం దుకున్న తెలుగు వారిలో మాడపాటే ప్రథములు.

మాడపాటి హనుమం తరావుకు 1956లో ఉస్మా నియా విశ్వ విద్యా లయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిం ది.

1958లో శాసన సభ్యు ల నియోజక వర్గం నుం చి లెజిస్లేటివ్ కౌన్సి ల్‌కు ఎన్ని కయ్యా రు. శాసన మం డలి ఛైర్మ న్‌గా పని చేశారు. 1958 నుం చి 1964 వరకు శాసన మం డలి కార్య క్రమాలను హూం దాగా, నిష్ప క్షపాతం గా నిర్వ హిం చి అం దరి మన్న లను పొం దారు.

హనుమం తరావు రాసిన ప్రాచీనాం ధ్ర నగరాలు, రాజకీయ పరిజ్ఞానం , తెలం గాణాలోఆం ధ్రోద్య మం (రెం డు భాగాలు) గ్రం థాలను ‘ఆం ధ్ర చం ద్రికాగ్రం థమాల’ ప్రచురిం చిం ది.

మాడపాటి హనుమం తరావు మేనమామ కూతురు అన్న పూర్ణమ్మ ను వివాహం చేసుకున్నా రు. ఈమె 1917లో మరణిం చారు. ఆ తర్వా త మాణిక్య మ్మ తో వివాహమైం ది. ఈమె ‘సిరిసిల్ల’ లో జరిగిన ‘ఆం ధ్ర మహిసభకు’ అధ్య క్షత వహిం చారు. మాడపాటి 1970 నవం బర్ 11న హైదరాబాద్‌లో మరణిం చారు.

## గ్రం థాలయ ఉద్య మం

1901లో హైదరాబాద్ నగరం లో ‘శ్రీకృ ష్ణ దేవరాయ ఆం ధ్ర భాషా నిలయం ’ స్థాపిం చడం ద్వా రా తెలం గాణలో గ్రం థాలయోద్య మానికి నాం ది పడిం ది. ఆ తర్వా త 1904లో హన్మ కొం డలో ‘శ్రీ రాజరాజనరేం ద్ర ఆం ధ్రభాషా నిలయం ’ స్థాపిం చారు. ఈ భాషా నిలయం స్థాపనోత్స వం లో మునగాల రాజా నాయని వెం కట రం గారావు, రావిచెట్టు రం గారావు, మైలవరపు నరసిం హశాస్త్రి పాల్గొన్నా రు. దీని అభివృ ద్ధికి మాడపాటి విశేషం గా కృ షి చేశారు. తెలం గాణ ప్రాం తం లో 1914 నాటికి 125 గ్రం థాలయాలు స్థాపిం చారు. వీటి ద్వా రా సాహిత్య , సాం స్కృ తిక, వైజ్ఞానిక సభలు, సమావేశాలు నిర్వ హిస్తూ గ్రామీణ ప్రజల్లో గొప్ప చైతన్యం తీసుకొచ్చా రు. ఈ ఉద్య మ నిర్వ హణలో మాడపాటి హనుమం తరావుతో పాటు కొమర్రాజు లక్ష్మ ణరావు, సురవరం ప్రతాపరెడ్డి, కొం డా వెం కట రం గారెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు, మునగాల రాజా, బూర్గుల రామకృ ష్ణారావు, వేలూరి రం గధామనాయుడు మొదలైన వైతాళికుల కృ షి ప్రశం సనీయం .

గ్రం థాలయాల స్థాపన వల్ల యువకుల్లో మాతృ భాషపై అభిమానం , గౌరవం ఏర్ప డ్డాయి. తెలుగు చరిత్ర పరిశోధన పట్ల ఆసక్తి కలిగిం ది. క్రమం గా తెలం గాణలో ఆం ధ్రోద్య మం ప్రారం భమై 1921లో తెలం గాణ అం తటా విస్తరిం చిం ది. 1921 నవం బర్ 11, 12 తేదీల్లో ‘గౌలీగూడా’ లోని ‘వివేకవర్ధనీ’ థియేటర్‌లో ‘నిజాం రాష్ట్ర సం ఘ సం స్క రణ సభ’ నిర్వ హిం చారు. దీనికి ప్రముఖ సం ఘ సం స్క ర్త, పుణే మహిళా విశ్వ విద్యా లయ స్థాపకులైన ‘మహర్షి ధోం డే కేశవ కార్వే ’ అధ్య క్షత వహిం చారు. ఆయన తన మాతృ భాష మరాఠీలో, ఆ తర్వా త ఇం గ్లిష్‌లో ప్రసం గిం చారు. ప్రముఖ న్యా యవాది అల్లం పల్లి వెం కట రామారావు తెలుగులో ఉపన్యా సం ప్రారం భిం చగానే సభలో ఉన్న ఆం ధ్రేతరులు

అడ్డుపడి గం దరగోళం సృ ష్టిం చారు. గత్యం తరం లేక అల్లం పల్లి తన ప్రసం గాన్ని మధ్య లోనే ముగిం చారు. ఈ సం ఘటన ఆం ధ్ర యువకుల్లో ఆగ్రహావేశాలు కలిగిం చిం ది. వెం కట రామారావుకు జరిగిన అవమానం తెలుగు భాషకు, తెలుగు జాతికి జరిగిన అవమానం గా భావిం చారు. కార్య క్రమం పూర్తి కాకముం దే సభలో ఉన్న ఆం ధ్ర యువకులం తా అక్క డి నుం చి నిష్క్ర మిం చారు. అదే రోజు (1921 నవం బర్ 12) అప్ప టి హైకోర్టు న్యా యవాది 'టేకుమాల్ రం గారావు' ఇం ట్లో 11 మం ది యువకులు సమావేశమై 'ఆం ధ్ర జన సం ఘం ' స్థాపిం చారు. తెలం గాణలో ఆం ధ్రోద్య మానికి ఇదే ఆరం భం . నిజాం రాష్ట్రం లో ఆం ధ్రుల మొదటి ప్రజా సం స్థ ఇదే. మొట్టమొదటి ఆం ధ్ర జనసం ఘం సమావేశం లో మాడపాటి హనుమం తరావును కార్య దర్శి గా ఎన్ను కున్నా రు. తెలుగు భాషాభివృ ద్ధి, తెలుగు చరిత్ర పరిశోధనకు కృ షి చేయాలని; ఆం ధ్ర బాలబాలికలకు వసతి గృ హాలు, వితం తు శరణాలయాలు ఏర్పా టు చేయాలని; స్త్రీ విద్యా వ్యా ప్తికి బాలికా పాఠశాలలు స్థాపిం చాలని ఈ సమావేశం లో తీర్మా నిం చారు. ఈ సం ఘం తీర్మా నం ఆధారం గా 1906లో కొమర్రాజు లక్ష్మ ణరావు, నాయని వెం కట రం గారావు, గాడిచర్ల హరి సర్వో త్తమరావు, అయ్య దేవర కాళేశ్వ రరావు కలిసి 'విజ్ఞాన చం ద్రికా మం డలి' ని స్థాపిం చారు. కొమర్రాజు మరణిం చిన తర్వా త దీని పేరును 'లక్ష్మ ణరాయ పరిశోధన మం డలి' గా మార్చా రు. ఆదిరాజు వీరభద్రరావు అధ్వ ర్యం లో ఈ సం స్థ 'తెలం గాణా శాసనాలు' అనే గ్రం థం ముద్రిం చిం ది.

కొం డా వెం కట రం గారెడ్డి, మాడపాటి హనుమం తరావు హైదరాబాద్ - గౌలీగూడాలో 'బాలసరస్వ తీ గ్రం థాలయం ', నాం పల్లిలో 'వేమనాం ధ్ర భాషా నిలయం ' నెలకొల్పా రు. హనుమం తరావు వెనుకబడిన వర్గాలు, హరిజనుల్లో చైతన్యం తీసుకురావడానికి ఎం తో కృ షి చేశారు. హరిజనుల్లో విద్యా వ్యా ప్తి కోసం రాయ్‌కిషన్ బారిష్టర్ ఏర్పా టు చేసిన సం ఘానికి హనుమం తరావు సహాయ కార్య దర్శి గా సేవలం దిం చారు. 'ఆది హిం దూ సాం ఘిక సేవా సమితి' కార్య కర్తగా

దీనజనాభ్యు దయానికి సేవ చేశారు. 1921లో 'పరోపకారిణీ బాలికా పాఠశాల' ద్వా రా తెలం గాణలో మహిళా విద్యా భివృ ద్ధికి హనుమం తరావు కృ షి చేశారు. బాలికలకు వారి మాతృ భాషలో ఉన్న త విద్య బోధిం చడానికి సుల్తాన్ బజార్‌లో తెలుగు, మరాఠీ మాధ్య మాల్లో 'ఖాన్గీ' (ప్రైవేట్ పాఠశాల) స్థాపిం చారు. ఆ రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు నడపడానికి నిజాం నవాబు అనుమతిం చేవారు కాదు. హనుమం తరావు నిర్వి రామ కృ షి, రాజా బహద్దూర్ వెం కట్రామారెడ్డి సహాయ సహకారాలతో నారాయణగూడలో ప్రస్తుతం ఉన్న 'ఆం ధ్ర బాలికోన్న త పాఠశాల' అభివృ ద్ధి చెం దిం ది. మాడపాటి హనుమం తరావు మరణిం చిన తర్వా త దీనికి 'మాడపాటి హన్మం తరావు బాలికోన్న త పాఠశాల' అని పేరు పెట్టారు.

**రాజాబహద్దూర్వెంకట్రామారెడ్డినిజాం**నవాబుమీర్ఉస్మాన్అలీఖాన్పాలనలోరాజాబహద్దూర్వెంకట్రామారెడ్డికొత్వా ల్(పోలీసుకమిషనర్)గాపనిచేశారు. హైదరాబాద్సంస్థానంలోఉన్నత పదవినిఅధిష్టించిన మొదటిహిందువుఈయనే. ప్రజాసంక్షేమంకోసం, స్వజాతీయ అభ్యుదయానికి, స్వభాషాసంస్కృతీవికాసానికిపాటుపడేఅనేక సంస్థలు,

ఎంతోమందివ్యక్తులకుఉదారంగాదానాలుచేసిగొప్పవితరణశీలిగాపేరుపొందారు.

పాలకులకువిధేయుడిగాఉండిపరిపాలనకువిశ్వాసపాత్రుడిగా, రాజకీయ చతురుడిగాప్రశంసలుపొందారు. నిస్వార్థం, నిరాడంబరత, సర్వమానవ సమాన దృక్పథంఉన్నరాజాబహద్దూర్వెంకట్రామారెడ్డిప్రజలు, పాలకుల ప్రేమాభిమానాలుచూరగొన్నారు.వెంకట్రామారెడ్డిమహబూబ్ నగర్జిల్లాగద్వాల్తాలూకాలో1869 ఆగస్టు21న జన్మించారు. వీరిదిమధ్యతరగతికుటుంబం. తండ్రిపాశంకేశవరెడ్డి. తల్లిబారమ్మ ఈయన పసికందుగాఉన్నప్పుడేమరణించారు. ఈయన ఇంటిపేరు'పాశం' అనిచాలామందికితెలియదు. 'కొత్వాల్రాజాబహద్దూర్వెంకట్రామారెడ్డి' పేరుతోనేప్రసిద్ధిపొందారు. ఈయన తొమ్మిదేళ్లవయసువచ్చేవరకుఅమ్మమ్మఊరైన 'రాయణిపేట'లోఉన్నారు. అక్కడే'ఖాన్గి' పాఠశాలలోవిద్యఅభ్యసించారు. తర్వాత రాయణిపేటకుతొమ్మిదిమైళ్లదూరంలోఉన్న 'వనపర్తి' పాఠశాలలోఉర్దూ, పారశీకంనాలుగేళ్లపాటుచదివారు. ఈయన మేనమామ విలియంవాహబురాయచూరులోపోలీసుసదరెమొహతమీంపదవినిర్వహించేవారు. ఆయన వద్దకొంత కాలంఉండిఅక్కడిపాఠశాలలోమరాఠీ, కన్నడ భాషలుకూడాఅభ్యసించారు. మేనమామ మరణంతర్వాత వెంకట్రామారెడ్డితిరిగిస్వగ్రామంవచ్చిమిత్రుల సహకారంతోహైదరాబాద్ లోపోలీసుశాఖలోఅమీన్ గానియమితులయ్యారు.వెంకట్రామారెడ్డిమొదటగా1886లోముదిగల్లుఠాణాకుఅమీన్ గానియమితులయ్యారు. యువకుడైన ఈయనకుఠాణాలోఎంతోఅనుభవంఉన్న 'మొహరీర్' అన్నివిషయాల్లోసహాయ పడుతూఉండేవారు. ఆ తర్వాత యాదగిర్ఠాణాకుబదిలీఅయ్యారు. అక్కడ జరిగిన మత కలహాలనుఅదుపుచేసివెంకట్రామారెడ్డిగుర్తింపుతెచ్చుకున్నారు. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్జిల్లాల్లోవివిధ హోదాల్లోపనిచేసిమంచిపేరుతెచ్చుకున్నారు. ఎలగందల (నేటికరీంనగర్) జిల్లాపోలీసు'మొహితమీం'గాపనిచేసి1942లోగుల్బర్గాజిల్లాకుపోలీసుఅధికారిగానియమితులయ్యారు. హైదరాబాద్నగరానికి'కొత్వాల్'నునిజాంనవాబుమీర్ఉస్మాన్అలీఖాన్స్వయంగానియమించేవారు. నాటికమిషనర్ఇమాద్జంగ్మరణించడంతోనిజాంనవాబుఆ పదవికివెంకట్రామారెడ్డినినియమించారు. గ్రామ పటేల్, పట్వారీవతన్ ల మాదిరిగానగర కొత్వాల్పదవివంశపారంపర్యంగాఉండేది. వెంకట్రామారెడ్డికంటేముందుతాలిబుద్దౌలా, గాలిబుద్దౌలా, నవాబ్జొరావర్ జంగ్, నవాబ్అక్బర్జంగ్, నవాబ్ఇమాద్జంగ్'కొత్వాల్' కొలువునిర్వహించినవారిగాప్రసిద్ధిగాంచారు. వెంకట్రామారెడ్డిపోలీసుశాఖలోఅనేక మార్పులుతీసుకొచ్చారు. నాటిసమాజంలోఉన్నత వర్గాల వారికేకొత్వాల్ నుకలిసేఅవకాశంఉండేది. సామాన్యప్రజలుపోలీసుఅధికారుల వద్దకువెళ్లడమనేదిఅంత తేలికైన విషయంకాదు. వెంకట్రామారెడ్డిఈ విధానానికిస్వస్తిపలికిఅన్నివర్గాల ప్రజలకుసహాయ సహకారాలుఅందించారు.ప్రజోపయోగ కార్యక్రమాలునాడు'నగర కొత్వాల్' పురపాలక, అనేక ప్రభుత్వేతర, ప్రజాసంఘాల్లోసభ్యులుగాఉండేవారు. వెంకట్రామారెడ్డిహైదరాబాద్నగర డ్రైనేజీస్కీంకమిటీకార్యవర్గసభ్యులుగాఉన్నారు. ప్లేగునివారణ సంఘం, విక్టోరియామెమోరియల్అర్ఫనేజ్, నగరాభివృద్ధిసమితి(ఆరాయిషేబల్దా), సర్ఫేఖాస్గౌరవ కమిటీ, కోపరేటివ్సొసైటీలాంటిసంస్థల్లోగౌరవ సభ్యులుగాకొత్వాల్ కుస్థానంఉండేది. దీంతోపాటుఉస్మానియావైద్యశాల, కుష్టునివారణాశ్రమం, అనాథ పిల్లల (లావారిస్) విచారణ సంఘం, న్యాయవ్యవస్థ, రెవెన్యూ, మున్సిపల్తదితర సంస్థల్లోసభ్యులుగాకొత్వాల్సేవలందించారు.వైస్రాయ్వేల్స్యువరాజుహైదరాబాద్సందర్శించిన

సమయంలోవెంకట్రామారెడ్డినగరంలోపటిష్టభద్రతాఏర్పాట్లుచేసిఉన్నతాధికారుల ప్రశంసలుపొందారు. 1921లోనిజాంనవాబుజన్మదినంసందర్భంలోఈయనకు'రాజాబహద్దూర్' బిరుదుప్రదానంచేశారు. 1931లోబ్రిటిష్ప్రభుత్వం'ఆర్డర్ఆఫ్దిబ్రిటిష్ఎంపైర్' (ఓబీఈ) బిరుదునుఇచ్చిగౌరవించింది. హైదరాబాద్నగరంలోఈయన నెలకొల్పిన ప్రజాసంస్థలుగొప్పసేవలుఅందించాయి. నగరంలోనిసాంఘిక సేవాసంస్థలకుఈయన అనేక విధాలుగాసహాయ సహకారాలుఅందించారు.వెంకట్రామారెడ్డి1933లోపదవీవిరమణ చేశారు. దాదాపు48 ఏళ్లుఉద్యోగంచేశారు. తర్వాత నిజాంనవాబుమీర్ఉస్మాన్అలీఖాన్ఈయనను'సర్ఫేఖాస్' (నిజాంనవాబుసొంత భూములు) ప్రత్యేక అధికారిగానియమించారు.రెడ్డిహాస్టల్స్థాపనవెంకట్రామారెడ్డికొత్వాల్ గాఉన్నప్పుడునగరంలోనిహిందూవిద్యార్థులుసరైన భోజన, వసతిసౌకర్యాలులేక అనేక బాధలుపడుతున్నట్లుఆయన దృష్టికివచ్చింది. వనపర్తిరాజారెండోకుమార్తెవివాహానికిఅనేక మందిదేశ్ ముఖ్ లు, ధనవంతులు, సంస్థానాధీశులుహాజరయ్యారు. ఈ సందర్భంగావిద్యార్థుల

స్త్రీవిద్యహైదరాబాద్సంస్థానంలోస్త్రీలువిద్యాభ్యాసంచేసేపరిస్థితులులేవు. మాడపాటిహనుమంతరావుస్థాపించిన ఆంధ్రబాలిక పాఠశాలకువెంకట్రామారెడ్డిఅనేక విధాలుగాసహకారంఅందించారు. పరోపకారిణీపాఠశాల, రెడ్డిబాలికావసతిగృహం, రిఫాయెఆం- పాఠశాల, లేడీసుక్లబ్బు, గొల్లఖిడ్కీబాలికాపాఠశాల, సికింద్రాబాద్బాలికాపాఠశాలల అభివృద్ధికిఈయన చేసిన కృషిఅమోఘం. వీటితోపాటునగరంలోశ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం, వేమనాంధ్రభాషానిలయం, బాలసరస్వతీగ్రంథాలయంలాంటిసంస్థల పురోగతికిఈయన ఎంతగానోతోడ్పడ్డారు.వెంకట్రామారెడ్డితెలంగాణ ఆంధ్రమహాసభలోఅతివాదులు- మితవాదుల మధ్యఅభిప్రాయ భేదాలుపరిష్కరించారు. సురవరంప్రతాపరెడ్డిస్థాపించిన 'గోలకొండ' పత్రికకుసహకారంఅందించారు. 1926 నుంచి1946 వరకుఅదిదినపత్రికగారూపొందేవరకూవెంకట్రామిరెడ్డిప్రోత్సాహంఉంది.1953లోవెంకట్రామారెడ్డిరూ. 25 వేల విలువైన తన భవనాల ఆస్తినిట్రస్టుగానమోదుచేశారు. దీనిపైవచ్చేఆదాయాన్ని రెడ్డివిద్యార్థివసతిగృహం, ఆంధ్రబాలికాపాఠశాల, ఆంధ్రవిద్యాలయం, మహిళాకళాశాల.. ఈ నాలుగుసంస్థలుసమానంగాఅనుభవించేవిధంగాఏర్పాటుచేశారు.రాజాబహద్దూర్వెంకట్రామారెడ్డిబాల్యవివాహాలకువ్యతిరేకి. పురుషులతోపాటుస్త్రీలకుసమాన హక్కులుండాలనికోరుకునేవారు. అస్పృశ్యతానివారణ, హరిజనోద్ధరణకుకృషిచేశారు. అనాథ బాలుర ఆశ్రమం, కుష్టునివారణ సంఘం, జీవ హింస నివారణ సమితిలాంటిసంఘాల్లోసభ్యులుగాఉండిసహాయంఅందించారు.భాషాసేవవెంకట్రామారెడ్డికితెలుగు, పార్సీ, మరాఠీ, ఉర్దూ, కన్నడ భాషల్లోపరిజ్ఞానంఉంది. ఆంగ్లంలోనూకొంత పరిజ్ఞానంఉంది. ఈయన కళాప్రియులు. లలిత కళలు, భాషాసారస్వతాలు, క్రీడలు, కవులు, గాయకులనుఆదరించేవారు. ఆయన 1953 జనవరి25న తన 84వ ఏట మరణించారు. 1956లోఆంధ్రప్రదేశ్ఏర్పడిన తర్వాత హైదరాబాద్నగర ప్రజల పక్షాన

నాటిరాష్ట్రడిప్యూటీముఖ్యమంత్రికొండావెంకట రంగారెడ్డిఅధ్యక్షతన నారాయణగూడ కూడలిలోవెంకట్రామారెడ్డికాంస్యవిగ్రహాన్నిప్రతిష్టించారు.

## కొం డా వెం కట రం గారెడ్డి (1890-1970)

కొం డా వెం కట రం గారెడ్డి 'అత్రాఫు బల్దా' (హైదరాబాద్) జిల్లాలోని 'మం గళారం ' గ్రామం లో 1890లో జన్మిం చారు. తం డ్రి చెన్నా రెడ్డి, తల్లి బుచ్చ మ్మ . చెన్నా రెడ్డి గ్రామ పోలీసు పటేల్‌గా పనిచేశారు. నాడు అత్రాఫు బల్దా జిల్లాలోని భూములన్నీ నిజాం నవాబు సర్ఫే ఖాస్‌గా ఉం డేవి. ఈ భూముల నుం చి వచ్చే ఆదాయాన్ని నవాబు సొం త ఖర్చు ల కోసం (సర్ఫే ఖాస్) వినియోగిం చేవారు. ఇలాం టి గ్రామాల్లో ప్రజా సం క్షేమాన్ని ఎవరూ పట్టిం చుకోలేదు. ప్రభుత్వ పాఠశాలలు లేవు. ఇలాం టి పరిస్థితుల్లో చెన్నా రెడ్డి సొం త ఖర్చు లతో ఒక వీధి బడిని ఏర్పా టు చేసి విద్యా భ్యా సం చేసే అవకాశం కల్పిం చారు. తం డ్రి స్థాపిం చిన వీధిబడిలోనే కొం డా వెం కటరం గారెడ్డి ప్రాథమిక విద్యా భ్యా సం చేశారు. మిడిల్ స్కూ ల్ విద్యా భ్యా సం తర్వా త 1909లో 'వకాలత్' (న్యా యశాస్త్రం ) లో పట్టా పొం దారు. తర్వా త న్యా యశాస్త్రం లో 'దర్జెదువ్వం ', 'దర్జె అవ్వ ల్' సర్టిఫికెట్లు పొం దారు. హైకోర్టులో 'దర్జె అవ్వ ల్' వకీల్‌గా శిక్షణ పొం దారు. తెలం గాణ ప్రాం తం లో న్యా యవాద వృ త్తికి సం బం ధిం చిన పరీక్షలకు హాజరయ్యే విద్యా ర్థుల కోసం

'లా ఇన్‌స్టిట్యూ ట్' ను ఏర్పా టు చేసి 1911 నుం చి 1923 వరకు సేవలు అం దిం చారు. కొం డా వెం కటరం గారెడ్డి 1910 నుం చి 1920 వరకు అనేక రెవెన్యూ , సివిల్, క్రిమినల్ కేసుల్లో విజయం సాధిం చారు. 1935 నుం చి 1940 వరకు హైకోర్టులో 'వకాలత్' చేశారు. **వెం కట రం గారెడ్డి ప్రజాసేవ** నిజాం పాలనలో ప్రభుత్వ ఉద్యో గులు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు ప్రజలపై జరిపే అత్యా చారాలు, అన్యా యాలు, దౌర్జన్యా లకు వ్య తిరేకం గా, రైతుల న్యా యమైన హక్కు ల కోసం వెం కటరం గారెడ్డి ధైర్యం గా పోరాడారు. ఈయనకు భూస్వా ములు, జాగీర్దార్ల కేసులు వచ్చే వి కాదు. పేద రైతుల పక్షాన న్యా య పోరాటం చేసి అనతికాలం లోనే తెలం గాణ ప్రజల 'దీనజన బాం ధవుడు', 'పేదల పెన్ని ధి', 'రైతు బాం ధవుడు' గా పేరు పొం దారు. నిజాం ప్రభుత్వం నెలకొల్పి న శాసన పరిషత్‌కు కొం డా వెం కటరం గారెడ్డి 1939లో న్యా యవాదుల స్థానం నుం చి ఎన్ని కయ్యా రు. శాసన పరిషత్‌లో ప్రజాభ్యు దయం , సామాజిక న్యా యానికి దోహదం చేసే అనేక బిల్లులు ప్రవేశపెట్టారు. ఈయన ప్రవేశపెట్టిన బిల్లుల్లో ముఖ్య మైనవి. . స్త్రీలకు వారసత్వ హక్కు, బాల్యవివాహాల నిషేధం , వితం తు వివాహాలు చట్ట సమ్మ తం , అం టరానితనం నిర్మూ లన, జాగీర్దారీ విధానం రద్దు, సం స్థానం లో ప్రభుత్వ ఉద్యో గాల నియామకానికిపబ్లిక్ సర్వీ సు కమిషన్ ఏర్పా టు, బావుల కిం ద వ్య వసాయం చేసే భూములపై నీటి పన్ను రద్దు చేయడం . వీటిని నిజాం నవాబు అనుమతితో శాసనసభలో ప్రవేశపెట్టాల్సి ఉం డేది. అత్య ధిక మం ది ప్రజలు ఈ సం స్క రణలకు వ్య తిరేకమనే కారణం తో నిజాం నవాబు ఈ బిల్లులను తిరస్క రిం చారు. ఒక్క బాల్య వివాహాలకు సం బం ధిం చిన బిల్లును మాత్రమే ప్రజాభిప్రాయ సేకరణకు నవాబు అం గీకరిం చారు. దీని కోసం హైకోర్టు న్యా యమూర్తిని నియమిం చారు. అయినప్ప టికీ ఈ అభ్యు దయకరమైన, విప్లవాత్మ క బిల్లులు ఇతర ప్రాం తాల సాం ఘికోద్య మాలపై ప్రభావం చూపాయి.

కొం డా వెం కటరం గారెడ్డి 1886 నుం చి 1917 వరకు హైదరాబాద్ హైకోర్టు జ్యు డీషియల్ కమిటీ వెలువరిం చిన తీర్పు లన్నిం టినీ క్రోడీకరిం చి రెం డు సం పుటాలుగా ప్రచురిం చారు. ఇది న్యా యవాదులకు ఎం తో ఉపయోగకరమైన గ్రం థం గా గుర్తిం పు పొం దిం ది. కొం డా వెం కటరం గారెడ్డి తదితరుల ప్రోత్సా హం తో 1918లో రాజా బహద్దూర్ వెం కట్రామారెడ్డి 'రెడ్డి హాస్టల్' స్థాపిం చారు. దీనికి వెం కటరం గారెడ్డి కార్య దర్శి గా పదేళ్లు సేవలం దిం చారు. రెడ్డి హాస్టల్‌ను మొదట 'రెడ్డి బోర్డిం గ్' గా వ్య వహరిం చేవారు. తర్వా త ఇది రెడ్డి హాస్టల్‌గా రూపాం తరం చెం దిం ది. కొం డా వెం కటరం గారెడ్డి దీనికి కార్య దర్శిగా, కోశాధికారిగా, అధ్య క్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేశారు.

## ముఖ్య మైన అం శాలు

రెడ్డి జనసం ఘం పక్షాన తెలుగు బోధనాభాషగా జాం బాగ్‌లో మాధ్య మిక పాఠశాలను ఏర్పా టు చేయడం లో వెం కటరం గారెడ్డి విశేషమైన కృ షి చేశారు.

షా అలీబం డాలో ఉన్న త పాఠశాల, ఫీల్ఖానాలోని ఆం ధ్ర సరస్వ తీ బాలికా పాఠశాలను ఈయన అభివృ ద్ధి చేశారు.

నారాయణగూడలోని బాలికోన్న త పాఠశాల, లాల్ దర్వా జలోని వెం కట్రావు స్మా రక నిధి ఉన్న త పాఠశాల, ఆర్. బి. వి. ఆర్. మహిళా కళాశాల, గగన్‌మహల్‌లోని ఆం ధ్ర విద్యా లయ కళాశాల (ప్రస్తుత ఏవీ కాలేజ్), చిక్క డపల్లిలోని ఆం ధ్ర విద్యా లయం మొదలైనవన్నీ నేటికీ ఉత్తమ విద్యా సం స్థలుగా సేవలం దిస్తున్నా యి. వీటి అభివృ ద్ధిలో వెం కటరం గారెడ్డి కృ షి ఉం ది.

కృ ష్ణ దేవరాయాం ధ్ర భాషా నిలయం , వేమనాం ధ్ర భాషా నిలయం , బాల సరస్వ తీ గ్రం థాలయం , ఆం ధ్ర సారస్వ త పరిషత్, దక్షిణ భారత హిం దీప్రచార సభ, ఇం దిరా సేవా సదన్, గ్రం థాలయాల స్థాపనలోనూ కొం డా వెం కటరం గారెడ్డి విశేష కృ షి చేశారు.

కొం డా వెం కటరం గారెడ్డి 70వ జన్మ దినం సం దర్భం గా 1960లో ఆయన పేరు మీద ఆర్. బి. వి. ఆర్. మహిళా కళాశాల ఆవరణలో 'రెడ్డి బాలికావసతి గృ హం ' నిర్మిం చారు.

1921లో 'ఆం ధ్ర జన సం ఘం ' స్థాపిం చడం లో ఈయణ్ని మూల పురుషుడిగా పేర్కొం టారు.

జోగిపేటలో సురవరం ప్రతాపరెడ్డి అధ్య క్షతన ఆం ధ్ర మహాసభ మొదటి సమావేశం జరిగిం ది. ఇం దులో రం గారెడ్డి కీలకపాత్ర పోషిం చారు. 1936లో షాద్‌నగర్‌లో నిర్వ హిం చిన 5వ, 1943లో హైదరాబాద్‌లో నిర్వ హిం చిన 7వ ఆం ధ్ర మహాసభలకు కొం డా వెం కటరం గారెడ్డి అధ్య క్షుడిగా వ్య వహరిం చారు.

హైదరాబాద్ సం స్థానం భారత యూనియన్‌లో కలవాలని 1938లో హైదరాబాద్ స్టేట్ కాం గ్రెస్ ఆధ్వ ర్యం లో కొం డా వెం కటరం గారెడ్డి తెలం గాణ జిల్లాల్లో పర్య టిం చి ప్రజలను ఉత్తేజపరిచారు. తెలం గాణ గ్రామీణ ప్రాం తాల్లో రజాకార్ల దురాగతాలు. . ముఖ్యం గా దోపిడీలు, గృ హ దహనాలు నిత్య కృ త్య మవడం వల్ల భారత ప్రభుత్వం కె. ఎం . మున్షీని హైదరాబాద్ ఏజెం ట్ జనరల్‌గా నియమిం చిం ది. వెం కటరం గారెడ్డి ఆయనకు తెలం గాణ ప్రజల బాధలను వివరిం చారు.

భారత ప్రభుత్వం 1948 సెప్టెం బర్ 13న హైదరాబాద్ సం స్థానం పై 'పోలీసు చర్య ' జరిపిం ది. రజాకార్ల నాయకుడైన సయ్య ద్ కాశిం రజ్వీ బం దీ అయ్యా డు. మేజర్ జనరల్ చౌదరీ మిలటరీ గవర్న ర్‌గా నియమితుడయ్యా డు.

1950లో కేం ద్ర ప్రభుత్వం హైదరాబాద్ రాష్ట్రం లో మిలటరీ ప్రభుత్వా న్ని రద్దుచేసి సీనియర్ ఐసీఎస్ అధికారి ఎం . కె. వెల్లోడిని ముఖ్య మం త్రిగా నియమిం చిం ది.
భారత పార్లమెం ట్‌కు హైదరాబాద్ సం స్థానం నుం చి 25 మం ది సభ్యు లను నియమిం చారు. వీరిలో కొం డా వెం కటరం గారెడ్డి ఒకరు.
1952లో హైదరాబాద్ రాష్ట్రం లో సార్వ త్రిక ఎన్ని కలు నిర్వ హిం చారు. కాం గ్రెస్ పార్టీ అత్య ధిక స్థానాల్లో విజయం సాధిం చిం ది.
హైదరాబాద్ సం స్థానం లో బూర్గుల రామకృ ష్ణారావు నాయకత్వం లో 1952లో మొదటి ప్రజా ప్రభుత్వం ఏర్పా టైం ది. ఈయన మం త్రివర్గం లో వెం కటరం గారెడ్డి ఎక్సై జ్, కస్టమ్స్ , అటవీశాఖలు నిర్వ హిం చారు.
కేం ద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ కోసం 'ఫజల్ అలీ' అధ్య క్షతన కమిటీ నియమిం చిం ది. హైదరాబాద్ విభజన జరగాలని ఈ కమిటీ పేర్కొం ది. తెలం గాణ ప్రాం తాన్ని ప్రత్యే క రాష్ట్రం గా రూపొం దిం చాలని పేర్కొం ది.
రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ (ఎస్ఆర్‌సీ) నివేదిక తర్వా త అనేక తర్జనభర్జనలు జరిగాయి.
కొం డా వెం కటరం గారెడ్డి తెలం గాణ ప్రత్యే క రాష్ట్రం గా ఏర్ప డాలని వాదిం చారు. ఈయన నాయకత్వం లో పెద్ద ఎత్తున ఉద్య మం జరిగిం ది.
నాటి హైదరాబాద్ రాష్ట్ర వ్య వసాయ శాఖా మం త్రి మర్రి చెన్నా రెడ్డి తెలం గాణ జిల్లాల్లో పర్య టిం చి ప్రజల అభిప్రాయం సేకరిం చారు. అత్య ధిక ప్రజలు తెలం గాణ రాష్ట్రం ఏర్ప డాలని కోరుతున్న ట్లు ఆయన ప్రకటిం చారు.
ఇదే సమయం లో కొం త మం ది విశాలాం ధ్ర ఏర్పా టు కోసం ఉద్య మిం చారు.
ఆం ధ్రా – తెలం గాణ నాయకుల మధ్య పెద్ద మనుషుల ఒప్పం దం జరిగిం ది. ఈ ఒప్పం దం ప్రకారం 1956 నవం బర్ 1న ఆం ధ్రప్రదేశ్ ఏర్ప డిం ది. దీనికి నీలం సం జీవరెడ్డి ప్రథమ ముఖ్య మం త్రి అయ్యా రు. కొం డా వెం కటరం గారెడ్డి పేరు మీదే రం గారెడ్డి జిల్లా పేరు వచ్చిం ది. 1957లో తెలం గాణ ప్రాం తం లో జరిగిన ఎన్ని కల్లో రం గారెడ్డి శాసనసభకు తిరిగి ఎన్ని కయ్యా రు. దామోదరం సం జీవయ్య మం త్రివర్గం లోనూ కొం డా వెం కటరం గారెడ్డి పనిచేశారు.
1962లో జరిగిన సాధారణ ఎన్ని కల్లో కాం గ్రెస్ ముఠా తగదాల ఫలితం గా రం గారెడ్డి ఓడిపోయారు.
1969లో తెలం గాణాను తిరిగి ప్రత్యే క రాష్ట్రం గా ఏర్పా టు చేయాలనే ఉద్య మానికి రం గారెడ్డి నాయకత్వం వహిం చారు.
1970 జులై 24న కొం డా వెం కట రం గారెడ్డి మరణిం చారు. తెలం గాణ ప్రజల హక్కులు, విద్యా భివృ ద్ధి, రైతులు, పేద ప్రజల అభివృ ద్ధి కోసం ఆయన చేసిన కృ షి మరువరానిది.

## బూర్గుల రామకృ ష్ణారావు (1899-1967)

హైదరాబాద్ సం స్థాన జాతీయోద్య మ చరిత్రలో బూర్గుల రామకృ ష్ణారావు నిర్వ హిం చిన పాత్ర, తెలం గాణా విజ్ఞాన, వికాసాలకు ఆయన చే సిన కృ షి మరువరానిది. విలీనానికి పూర్వం స్వ తం త్ర భారత ప్రభుత్వం తరఫున హైదరాబాద్‌లో ఏజెం ట్ జనరల్‌గా ఉన్న కె. ఎమ్. మున్షీ. . 'హైదరాబాద్ సం స్థానాన్ని భారత్‌లో విలీనం చేయడం లో బూర్గుల ముం దుచూపు, విజ్ఞత, రాజనీతిజ్ఞత, విచక్షణ, మేధావితనం నాకు ఎం తగానో ఉపకరిం చాయి' అని ప్రశం సిం చారు.

బూర్గుల గొప్ప న్యా యవాదిగా పేరు పొం దారు. ఆయన బహుభాషా కోవిదుడు, పరిపాలనాదక్షుడు, కవి, పం డితుడు, విమర్శ కుడు. మహబూబ్‌నగర్ జిల్లా తలకొం డపల్లి మం డలం పడకల్ గ్రామం లో 1899 మార్చి 13న నరసిం గరావు, రం గనాయకమ్మ దం పతులకు బూర్గుల జన్మిం చారు. బూర్గుల ఇం టిపేరు పుల్లం రాజు. ఆయన స్వ స్థలం బూర్గుల కావడం తో అదే ఆయన ఇం టిపేరుగా మారిం ది. బూర్గుల 12 ఏళ్ల వయసులో హైదరాబాద్ వచ్చి ధర్మ వం త్ పాఠశాలలో ఏడో తరగతిలో చేరారు. నిజాం కళాశాల నుం చి ఇం టర్మీ డియెట్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యా రు. 1920లో పుణేలోని ఫెర్గూసన్ కళాశాల నుం చి బీఏ ఆనర్స్ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యా రు. ఆ తర్వా త బొం బాయిలో ఎల్. ఎల్. బి. పట్టా పొం దారు. అక్క డే కొం తకాలం అం జుమనె ఇస్లామియా హైస్కూ ల్లో పారశీక భాష బోధిం చారు. హైదరాబాద్ సం స్థానం సమస్య ల గురిం చి పత్రికల్లో వ్యా సాలు రాశారు. బూర్గుల విద్యా ర్థి దశలోనే ప్రజాహిత కార్య క్రమాల్లో ఆసక్తి చూపేవారు. 1916లో కొం తమం ది సహాధ్యా యులతో కలసి వామన నాయక్ అధ్య క్షతన 'హైదరాబాద్ యం గ్ మెన్స్ యూనియన్' సం స్థ స్థాపిం చారు. దీనికి రామకృ ష్ణారావు కార్య దర్శి గా పనిచేశారు. ఈయనపై పుణే రాజకీయాలు, అక్క డి జాతీయవాదుల ప్రభావం ఉం ది. ఈ స్ఫూ ర్తితో తెలం గాణాలో జాతీయోద్య మానికి కృ షి చేశారు. 1921లో మాడపాటి హనుమం తరావుతో కలిసి ఆం ధ్ర జనసం ఘం స్థాపిం చారు. ఇది తెలం గాణాలో రాజకీయ, సాం ఘిక చైతన్యం కలిగిం చడానికి విశేషం గా కృ షి చేసిం ది. జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌ల అన్యా యాలను ఎదిరిం చడం ; వెట్టిచాకిరి నిర్మూ లన కోసం ఈ సం స్థ కృ షి చేసిం ది. గ్రామాల్లో గ్రం థాలయాలు స్థాపిం చి వాటి ద్వా రా రాత్రి పాఠశాలలు నిర్వ హిం చి విద్యా వికాసానికి ఈ సం స్థ తోడ్ప డిం ది. 1931లో నల్లగొం డ జిల్లాలోని 'దేవరకొం డ' లో నిర్వ హిం చిన రెం డో ఆం ధ్ర మహాసభకు బూర్గుల రామకృ ష్ణారావు అధ్య క్షుడిగా వ్య వహరిం చారు. ఈ సభ చరిత్రాత్మ కమైం ది. ఇం దులో 'గస్తీ నిషాన్ తిర్ప న్' సర్క్యు లర్ నం బర్ 53ని ఉపసం హరిం చాల్సిం దిగా నిజాం ప్రభుత్వా న్ని కోరుతూ తీర్మా నం చేశారు. ఈ మహాసభ నిర్వ హిం చుకోవడానికి నిజాం ప్రభుత్వం కొన్ని షరతులతో అనుమతి ఇచ్చిం ది. అవి. . సభాధ్య క్షుడు రాష్ట్ర నివాసి అయుం డాలి. మహాసభలో జరిగే చర్చ లన్నీ రాజకీయేతర అం శాలై ఉం డాలి. ఏదైనా విషయం ప్రభుత్వ విధానానికి వ్య తిరేకం గా ఉం టే భవిష్య త్తులో ఇలాం టి సభలకు అనుమతి ఇవ్వ రు. ఇలాం టి నిబం ధనలు పెట్టినప్ప టికీ రెం డో మహాసభ విజయవం తమైం ది. ఈ సభకు 'హైదరాబాద్ బులిటెన్' పత్రికా సం పాదకుడు బుక్క పట్నం రామానుజాచారి (బి. ఆర్. చారి) ; 'ప్రజామిత్ర' సం పాదకుడు, సుప్రసిద్ధ చలన చిత్ర దర్శ కులు గూడవల్లి రామబ్రహ్మం ; దేశభక్త బిరుదాం కితులైన వామన నాయక్; సుప్రసిద్ధ సం ఘసం స్క ర్త బాజీ కిషన్‌రావు; బారిష్టర్ శ్రీనివాస శర్మ తదితరులు హాజరయ్యా రు. తెలం గాణాలో జరిగిన ఆం ధ్ర మహాసభ సమావేశాలన్నిం టిలో రామకృ ష్ణారావు నిర్వ హిం చిన పాత్ర శ్లాఘనీయమైం ది. బూర్గుల రామకృ ష్ణారావు 1927లో శ్రీకృ ష్ణ దేవరాయాం ధ్ర భాషా నిలయానికి కార్య దర్శి గా పనిచేశారు. 1923లో మౌలానా మహమ్మ ద్ అలీ అధ్య క్షతన కాకినాడలో అఖిల భారత కాం గ్రెస్ మహాసభ జరిగిం ది. హైదరాబాద్ నుం చి వామన్ నాయక్ నాయకత్వం లో వెళ్లిన ప్రతినిధుల్లో రామకృ ష్ణారావు ముఖ్యు లు. ఆ సభలో ఉత్తర భారతదేశం నుం చి వచ్చి న నాయకుల ఉపన్యా సాలను రామకృ ష్ణారావు హిం దీ నుం చి తెలుగులోకి అనువాదం చేశారు. ఈ అనువాద తీరును సరోజినీ నాయుడు ప్రశం సిం చారు.

హైదరాబాద్ స్టేట్ కాం గ్రెస్ 1936లో సిద్ధనహళ్లి కృ ష్ణశర్మ , బూర్గుల రామకృ ష్ణారావు, రామాచారి, రామకృ ష్ణధూత్, స్వా మి రామానం ద తీర్థ, గోవిం దరావు నానల్ కలిసి హైదరాబాద్ స్టేట్ కాం గ్రెస్ స్థాపనకు కృ షి చేశారు. దీం తో కృ ష్ణశర్మ ను హైదరాబాద్ రాజ్యం నుం చి బహిష్క రిం చారు. దీనికి నిరసనగా కొం త మం ది నాయకులు సత్యా గ్రహం చేశారు. సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ హైదరాబాద్‌లో అడుగు పెట్టకూడదని నిజాం ప్రభుత్వం నిషేధం విధిం చిం ది. దీన్ని ధిక్క రిం చిన రామకృ ష్ణారావు తొలిసారిగా జైలుకు వెళ్లాల్సి వచ్చిం ది. సం స్థానం లోని ప్రజల్లో రోజురోజుకీ రాజకీయ చైతన్యం అధికమవుతోం దని నిజాం నవాబు దివాన్ బహద్దూర్ అరవముద్ అయ్యం గార్ అధ్య క్షతన రాజకీయ సం స్క రణల సం ఘాన్ని ఏర్పా టు చేశారు. ఈ సం ఘం ప్రభుత్వా నికి కొన్ని సిఫారసులు చేసిం ది. ఇదే సమయం లో మాడపాటి హనుమం తరావు అధ్య క్షతన 'హైదరాబాద్ పీపుల్స్ కన్వె న్షన్' ఏర్పా టైం ది. రామకృ ష్ణారావు దీనికి కార్య దర్శి గా వ్య వహరిం చారు. ఈ కన్వె న్షన్ హైదరాబాద్‌లో బాధ్య తాయుత ప్రభుత్వం ఏర్పా టు చేయాలని తీర్మా నిం చిం ది. దీన్ని నిజాం నవాబు పట్టిం చుకోలేదు. అయ్యం గార్ కమిటీ సిఫారసులు అమలు కాలేదు. ఆ తర్వా త 1938 జులైలో స్వా మి రామానం ద తీర్థ, బూర్గుల రామకృ ష్ణారావు, కాశీనాథరావు వైద్య , రామకృ ష్ణదూత్, జె. రామాచారి, డి. జి. బిం దూ మొదలైన ఆం ధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక నాయకులు 'హైదరాబాద్ స్టేట్ కాం గ్రెస్' ను స్థాపిం చారు. 1938 సెప్టెం బర్‌లో సర్వ సభ్య సమావేశం ఏర్పా టు చేశారు. దీం తో నిజాం ప్రభుత్వం ఆం దోళన చెం ది సెప్టెం బర్ 9న స్టేట్ కాం గ్రెస్‌ను నిషేధిం చిం ది. స్టేట్ కాం గ్రెస్ నిషేధం తర్వా త ఢిల్లీ వెళ్లిన రాయబార వర్గం లో తెలం గాణ నుం చి ఏకైక ప్రతినిధి రామకృ ష్ణారావు. హైదరాబాద్ ప్రభుత్వం రామకృ ష్ణారావుకు హైకోర్టు జడ్జీ పదవిని ఆశ చూపగా ఆయన దానికి సమ్మ తిం చలేదు.

### పోలీసు చర్య

1948 సెప్టెం బర్ 17న హైదరాబాద్ సం స్థానం స్వ తం త్ర భారతదేశం లో విలీనమైం ది. మేజర్ జనరల్ చౌధురి హైదరాబాద్ రాష్ట్ర మిలటరీ గవర్న ర్‌గా

నియమితులయ్యా రు. ఈయన 1949 వరకు అధికారం లో ఉన్నా రు. 1950లో ఎం . కె. వెల్లోడి ముఖ్య మం త్రిగా 'పౌర ప్రభుత్వం ' ఏర్ప డిం ది. ఇం దులో బూర్గుల రామకృ ష్ణారావు రెవెన్యూ , ఎక్సై జ్, విద్యా శాఖ మం త్రిగా పనిచేశారు. నిజాం నవాబు మీర్ ఉస్మా న్ అలీఖాన్‌ను భారత ప్రభుత్వం 'హైదరాబాద్ రాష్ట్ర రాజ్ ప్రముఖ్' గా నియమిం చిం ది. బూర్గుల రామకృ ష్ణారావు 1952 మార్చిలో జరిగిన సాధారణ ఎన్ని కల్లో షాద్‌నగర్ నియోజకవర్గం నుం చి కాం గ్రెస్ అభ్య ర్థిగా శాసనసభకు ఎన్ని కయ్యా రు. ఈయన ముఖ్య మం త్రిగా హైదరాబాద్ రాష్ట్రం లో మొదటి ప్రజా ప్రభుత్వం ఏర్ప డిం ది. 1956 నవం బర్‌లో ఆం ధ్రప్రదేశ్ ఏర్ప డేం త వరకూ బూర్గుల ముఖ్య మం త్రిగా కొనసాగారు.

### బూర్గుల సం స్క రణలు

హైదరాబాద్ రాష్ట్ర ముఖ్య మం త్రిగా భూ సం స్క రణలు అమలు చేశారు. ఏళ్ల తరబడి భూములు సేద్యం చేస్తున్న కౌలుదార్లను 'రక్షిత కౌలుదార్లు' గా ప్రకటిం చి వారికి భూమిపై యాజమాన్య హక్కు లు కల్పిం చారు. దీం తో దున్నే

వారికి భూమిపై యాజమాన్య హక్కు లభించింది. హైదరాబాద్‌లో 'జాగీర్దార్' వ్యవస్థను రద్దు చేసి జాగీర్దార్లకు నష్ట పరిహారం చెల్లించే ఏర్పాటు చేశారు. వీరి రుణాల పరిష్కారానికి 'జాగీరు రుణ పరిష్కార సంస్థ'ను నెలకొల్పారు. నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించి ఒక ఇంటర్మీడియెట్ కాలేజీ మాత్రమే వరంగల్లులో ఉండేది. మిగతావన్నీ నగరంలోనే ఉండేవి. రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా తెలంగాణాలోని ప్రతి జిల్లాలో ఒక డిగ్రీ కళాశాల నెలకొల్పి విద్యాభివృద్ధికి కృషి చేశారు. హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల స్వల్ప కాలంలోనే వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించింది. భారత ప్రభుత్వం భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించి 'ఫజల్ అలీ' అధ్యక్షతన ఎస్. ఆర్. సి. నియమించింది. ఫజల్ అలీ రిపోర్టు హైదరాబాద్‌ను విభజించాలని, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని సిఫారసు చేసింది. లేకపోతే 1962 సాధారణ ఎన్నికల వరకు ప్రత్యేకంగా ఉంచి, తర్వాత ఎన్నికైన శాసన సభ్యులు కోరితే ఆంధ్రా ప్రాంతంతో కలపవచ్చని పేర్కొంది. రామకృష్ణారావు ఈ విషయంలో చాలా కాలం మౌనంగా ఉన్నారు. ప్రజలందరూ ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్నే కోరుకుంటున్నట్లు భావించారు. కానీ ఆయన విశాలాంధ్ర ఏర్పడాలని ప్రకటించారు. ఫలితంగా విశాలాంధ్ర ఉద్యమానికి బలం చేకూరింది.

బూర్గుల-సాహిత్య సేవ

1. బూర్గుల రామకృష్ణారావుకు హైదరాబాద్ రాష్ట్రంలో అన్ని భాషా, సాంస్కృతిక సంస్థలతో సన్నిహిత సంబంధాలుండేవి. ఆయనకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, పార్శీ, సంస్కృతం, హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లో మంచి పాండిత్యం ఉంది.

2. రామకృష్ణారావు 'ఉమర్ ఖయాం' రుబాయిలను కొన్నింటిని ఆంధ్రీకరించారు.

3. బూర్గుల రచించిన 'ఉర్దూ భాషా సారస్వతములు' వ్యాసాలు చదివితే ఉర్దూ, పారశీక భాషల్లో ఆయనకు ఉన్న విద్వత్తు గురించి అర్థమవుతుంది.

4. పండిత రాయల సంస్కృత రచనను 'పండిత రాజ పంచామృతం' అనే పేరుతో తెలుగులో రచించారు.

5. 'నవీన వాఙ్మయం – ఎంకి పాటలు' అనే శీర్షికతో ఆయన అనేక విమర్శనాత్మక వ్యాసాలు రచించారు.

6. రామకృష్ణారావు 'కాకునూరి అప్పకవి జన్మస్థానం', 'రెడ్డి రాజుల కాలపు మత సంస్కృతులు' అనే పరిశోధనాత్మక చరిత్ర రచనలు చేశారు.

7. ఆంధ్ర సారస్వత పరిషత్తు (హైదరాబాద్) వివిధ పత్రికల్లో అనేక అంశాలపై ఆయన రాసిన వ్యాసాలను క్రోడీకరించి 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో ప్రచురించింది.

8. డాక్టర్ సి. నారాయణ రెడ్డి రచించిన 'నాగార్జున సాగరం' కావ్యం రామకృష్ణారావుకు అత్యంత ప్రీతికరమైంది.

9. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత బూర్గుల 6 సంవత్సరాలు కేరళ, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా పని చేశారు. కొంతకాలం రాజ్య సభ సభ్యుడిగా ఉన్నారు.

1960లో బూర్గుల షష్టిపూర్తి ఉత్సవం హైదరాబాద్‌లో జరిగింది. భారత సేవా సమాజ్, భారతీయ విద్యా భవన్, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, తెలంగాణా రచయితల సంఘం మొదలైన సంస్థల ప్రతినిధులు షష్టి పూర్తి మహోత్సవ సభలో పాల్గొని ఆయనను సత్కరించారు. దేశభక్తుడు, మేధావి, తెలంగాణ

జాతీయోద్యమ యోధుడు, పరిపాలనాదక్షుడు, నవ్యాంధ్ర నిర్మాత అయిన బూర్గుల 1967 సెప్టెంబర్ 14న మరణించారు.